

# నిప్పు[illegible]

ఎన్నో బలాన్ని అంతటినీ ఉపయోగించి 'బ్రేక్' వేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. లాయర్ రఘునాథ్ కారు కుర్రవాడిని ఒకవైపు ఎగురగొట్టి 'బ్రేక్' ఫలితంగా దారికి అడ్డంగా తిరిగి పోయింది. క్లబ్ కు బయలుదేరినప్పటి సంతోషం మాయమై రఘునాథ్ ముఖం ఒక్కసారి భయాందోళిత మైంది.

మృత్యుముఖాన పడుతూ కుర్రవాడరచిన ఆర్తయానకమైన అరుపు అప్పటికప్పుడే చుట్టుపక్కల జనాన్ని ఆ ఘోరదృశ్యం వద్దకు రప్పించింది. 'టెన్నిస్' ఆడుతున్న 'క్లబ్ మెంబర్స్' కూడా ఆట ఆపి త్వరత్వరగా అక్కడికొచ్చేరు. కుర్రవాడి బట్టలు బలరంగంగా చిరిగాయి. ఏవుండి కాళ్ళనుండి అంతా రక్తమయమైంది. కన్నీరుకురుస్తున్న[illegible] కంటే ఎక్కువ వుంచవు. మూగిన జనం 'క్లబ్' పెద్దలకు దారిచ్చేరు. కుర్రవాడు నేలమీదపడి కొట్టుకుంటున్నాడు.

'టెన్నిస్ డ్రెస్' లో ఉన్న డాక్టర్ వేణు వెంటనే కుర్రవాడి కాళ్ళను పరీక్ష చూచి "ఫ్రాక్చర్" వినట్టుంది రఘునాథ్ వెంటనే కె. జి. హెచ్ కి తీసుకువెళ్లండి' అని చెప్పేడు. కుర్రవాడిని ఇద్దరువ్యక్తులు కారులోకి ఎక్కించేరు. అచేతనంగా నిలబడివున్న రఘునాథ్ ను కారులో ఎక్కమని డాక్టర్ వేణు స్టీరింగుముందు కూర్చున్నాడు.

కింగ్ జార్జి హాస్పిటల్ లో 'ఎమర్జెన్సీ స్టాఫ్' సహాయంతో వేణు ఆపరేషన్ పూర్తి చేసి బయటకువచ్చేడు.

"థాంక్స్ వెరీమచ్ డాక్టర్" రఘునాథ్ ఇంకా కోలుకోలేదు.

"దట్సాల్ రైట్" నర్సును కొంచెం జాగ్రత్తగా చూడమని చెప్పండి. మరేం భయంలేదు. "ఇంతకూ ఎవరి అబ్బాయట వీడు?'

'అదే ఆసంగతి ఇంతవరకు మర్చిపోయాను డాక్టర్. క్లబ్ వదంటే తెలుస్తుంది.'

కారు తిరిగి క్లబ్ కు వచ్చింది. అక్కడ ఇంకా మూగివున్న జనం ఆ ప్రమాదం గురించి ఇంకా రకరకాలుగా చెప్పుకుంటున్నారు. కారు దిగుతూ అక్కడవున్న జనాన్ని ప్రశ్నించేడు రఘునాథ్ "ఆ అబ్బాయి ఎవరితాలూకు?"

ఆ ప్రశ్నతో అందరూ ఒకరిముఖం మరొకరు చూచుకున్నారు.

'ఈ చుట్టుపక్కల ఎప్పుడూ చూసిన ముఖం కాదండి". ఎవరో అన్నారు గుంపులో.

'వాడి పాకెట్ లో దొరికింది ఇదేనట' వేణు పలకొకటిచ్చాడు.

"థాంక్స్ డాక్టర్! అనవసరంగా కొంతసేపు నీకు శ్రమ అయింది" రఘునాథ్ అభ్యంతరం చెప్పేడు.

'ఇక వాయిదా వేయకుండా [illegible]' అంటూ డాక్టర్ వేణు టెన్నిస్ కోర్టు [illegible].

కారు [illegible] స్టార్ట్ అయింది.

"అబ్బాయి [illegible] చూడు నన్ను."

నన్ను తొందరగా కుర్రవాడి జేబులోంచి ఒక చిన్న "పాకెట్ బుక్" తీసి అందించింది. ఆత్రంగా దానిని అందుకుని పరిశీలించేడు రఘునాథ్. అట్టమీద ఉన్న "పేరు"ను చూచి నిర్ఘాంతపోయేడు. కె. రాజారావ్, బి. ఎ. ఏజెంట్, -బ్యాంక్ కాకినాడ, అని చదువుతున్నాడు, పుస్తకంలో అక్కడక్కడ కె. మోహన్ పోర్టుఫారం

అన్న చిన్నపిల్లది సంతకాలు కనబడ్డాయి.

వెంటనే 'ట్రంక్ కాల్' చేశాడు రఘునాథ్.

ఏకాగా మాట్లాడుతున్నది తెలియగానే ఆశ్చర్యపోయేడు రాజారావ్. 'రాజా వివరంగా చెప్పడానికి వీలులేదు. వెంటనే బయలుదేరివచ్చేయ్. టాక్సీ రెడీగావుంది. నీకొడుకు మోహన్‌కు సీరియస్‌గా ఉంది. నీకు ఇబ్బంది కలుగచేసినందుకు క్షమించు'

* * *

రాత్రి పదిగంటలకు రఘునాథ్ ఇంటి ముందు టాక్సీ ఆగింది. రాజారావ్ దిగి పర్సు తీశాడు. బయటకువచ్చిన రఘునాథ్ అతని చేతులుపట్టుకున్నాడు.

'వద్దురాజా! ప్లీజ్, నన్ను ఇవ్వనియ్యి'అంటూ టాక్సీవాడికి అయినడబ్బు ఇచ్చేడు...

'ఇంత ఘోరంగా నిన్ను కలుసుకోవలసినరోజు వస్తుందని కలలోకూడా అనుకోలేదు రాజా. నీకొడుకు మోహన్ లారీకింద పడ్డాడు. ఎంత ప్రయత్నించినా తప్పించలేక పోయాను. నన్ను క్షమించురాజా. ప్రస్తుతం కె. జి. లో ఉన్నాడు'

## వై. వి. రామారావు

టెలిఫోన్ గణగణ మ్రోగింది. రఘునాథ్ అంతా విని, 'మోహన్‌కి రక్తం తక్కువైందిట రాజా. ట్రాన్స్‌ఫ్యూషన్ ఇంతవరకూ చెయ్యనందుకు వాళ్ళ 'ఛీఫ్' తిడుతున్నారని నర్సు చెప్పింది. పోదాంరా'

ఇద్దరూ కారునుండి దిగేటప్పటికి డాక్టర్సు అంతా సిద్ధంగా ఉన్నారు. ఇంతలో నర్సువచ్చి చెప్పింది. రక్తంస్టోరులో తక్కువ వుండటలాయర్ గారూ అందుచేత ఆలస్యమైంది. ఇప్పుడు 'రక్తాన్ని ఇచ్చేవారు ఒకరుకావాలి' 'ఇక ఆలస్యం దేనికి నారక్తం తీసుకోండి' రాజారావ్ వెంటనే చెప్పేడు. రఘునాథ్ విషణ్ణంగా రాజారావ్ ముఖంలోకి చూచేడు.

రాజారావ్ రక్తాన్ని పరీక్షచేసిన డాక్టర్ పెదిమ విరిచేడు. 'వాట్' ఇతను అబ్బాయి తండ్రి డాక్టర్' రఘునాథ్ అన్నాడు. 'ఐనా బ్లడ్ ఒకటే కావలసిన అవుసరం లేదు' డాక్టర్ సమాధానమిచ్చేడు. రాజారావ్ ముఖం ఎర్రబడింది.


ఐతే నారక్తాన్ని పరీక్ష చెయ్యండి రఘునాథ్ నిస్పృహతో అన్నాడు. అతని రక్తాన్ని పరీక్షచేసి డాక్టర్ 'ఓకే' అన్నాడు. ఎంతో త్యాగం చేస్తున్నట్లనిపించింది రఘునాథ్‌కు.

రక్తం మోహన్‌శరీరంలోకి ఎక్కించబడింది. నీరసించిన రఘునాథ్‌ను రాజారావు నిర్లిప్తంగా చూచేడు. ఒంటిగంటకు ఇదరూ తిరిగి వెళ్ళేరు. రాజారావ్ వెళ్లైనంతవరకూ మౌనం వహించడం రఘునాథ్ గ్రహించలేకపోయేడు.

తెల్లవారుతూనే రాజారావ్ ప్రయాణానికి సిద్ధమయ్యేడు. 'అకమిటిరాజా! ఇంకా మోహన్‌కు అంతసీరియస్‌గా వుంటే వెళ్లిపోతాననటావేమిటిరా?' అర్థంకాక అడిగేడు రఘునాథ్.

'ఏమో రఘూ! ఇక్కడవుండడానికి మనస్కరించలేదు. నువ్వు ఉన్నావుగా, వాడి సంగతి అంతా చూస్తావని నమ్ముతాను. బాగుపడేవరకూ ఉత్తరాలు వ్రాస్తూండు. మరేమీ అనుకోకు. క్షమించినన్నిలా వదిలెయ్'.

రాజారావు బాధ భరించేసుకోలేకపోయేడు రఘు. బరువుగా వెళ్ళేడు లైరాజారావ్.



# రెక్స్ జెల్లీ



## కంటికింపైనది..మంచిరుచియైనది..చాలమంచిది!

ఇది రుచికరమైన వర్ణరుచిగల ఫలాహారము, దీనిని తయారుచేయుట ఎంతో సులభం. రెక్సు జెల్లీ క్రిస్టల్స్ నీళ్లలో కరగబెట్టి కుదురుకోనీయండి. అంతే.

ఇది సులువుగా జీర్ణమగునది, పుష్టికరమైనది, కుటుంబమందరికి ప్రీతికరమైనది. వ్యాధి నుండి కోలుకొను వారికి దివ్యమైనది కూడాను. రెక్సు జెల్లీ క్రిస్టల్స్ కి ముఖ్యమైన రుచులలో లభించుచున్నవి: రాస్ బెర్రీ, స్ట్రాబెర్రీ, లెమన్, పైనాపిల్, ఆరెంజ్, చెర్రీ.




కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారతదేశంలో ఏజెంట్లు: ప్యారి అండ్ కొ. లిమిటెడ్



## పూవు మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.


# నిప్పుకోడి

రెండు రోజుల తర్వాత వచ్చిన పోస్టును చూసుకుంటూండగా రాజారావ్ దగ్గరనుండి వచ్చిన ఈ ఉత్తరం కనబడింది రఘునాథ్ కు. ఆతృతగా విప్పిచూసేడు. అంతపెద్ద లేఖ ఇంతవరకు ఎప్పుడు రఘునాథ్ కు రాలేదు.

సముద్రపు ఘోష గంభీరంగా వినబడుతోంది. గాలికి కాగితాలు రెపరెప కొట్టుకుంటున్నాయి. ఆ రెండు ధ్వనులూ తప్పితే ఆ వాతావరణం కఠోరమైన నిశ్శబ్దతలో మునిగివుంది. మధ్యమధ్య దూరంగా కుక్కల అరుపులు వినబడుతున్నాయి. వాలుకుర్చీలో కూర్చుని ఈ ఉత్తరం మడతలు విప్పేడు.

'డియర్ రఘూ

ఈ ఉత్తరాన్ని రైల్లోనే ప్రారంభించేను. రేపట్లో పోస్టు చేస్తాను. ఇంత విపరీతంగా నేను బయలేరిపోడం నీకు కష్టం కలిగించి వుండవచ్చు. కాని అంతకుమించిన మనఃక్లేశం అక్కడ నేను అనుభవించాను. కారణం...చదువుకో.

పన్నెండు సంవత్సరాలనుండి సంబంధం లేకుండావున్న మనల్ని విధి ఈవిధంగా కలిపింది అంటే అది ఎంత బలవత్తరమైనదో తెలియకపోదు. మన జీవిత దృక్పథాలు వేరు అని మనం చదువుకున్న రోజుల్లోనే గ్రహించాం. ఐనా కలిసిమెలిసి ఉండగలిగేం. ఆ సమన్వయం భవిష్యంలో ఒక గొప్ప సంఘటనకు కారకమౌతుందని ఎవడికి తెలుసు?

జ్ఞానం వచ్చినప్పటినుండీ మోహన్ బాధ అనేది ఎరుగడు. వాడు తన జీవితమంతా అలాగే గడపాలని కోరాను. ఐతే వాడి వయసుకంటే వాడు ఎప్పుడూ తెలివిగానే ప్రవర్తించేవాడు. ప్రతి చిన్న విషయాన్ని అతినిశితంగా అర్థం చేసుకునే వాడు. అంత 'సెన్సిటివ్'గా ఉండడమే వాడు ఈ స్థితికి రావడానికి కారణమైంది. మరికొంచెం జాగ్రత్త తీసుకొని ఉంటే వాడు బాగుపడి ఉండే వాడేమోనని ఇప్పుడు బాధపడుతున్నాను. కాని వాడు నా సమక్షంలో ఉన్నంతకాలం నేనెప్పుడూ అంత ఉదాత్తంగా ఊహించలేకపోయే వాణ్ణి. కారణం ...విధి.

ఒక రోజున బడినుండి వస్తూనే మోహన్ నా భార్యను అడిగేడు 'అమ్మా నువ్వెవరో' అని. ఆ ప్రశ్నకు ఎవరైనా ఆశ్చర్యపోతారు, నవ్వుతారు కూడా. ఇంతవరకూ ఏ పిల్లవాడూ తన తల్లిని ఈ ప్రశ్న వేసిఉండడనుకుంటాను. ఆఫీసుగదిలోనుండి వింటున్న నాకే నవ్వు వచ్చింది.

'అదేమిటి బాబూ నేను నీ అమ్మని' ముద్దుగా జవాబు చెప్పింది నా భార్య. నా కళ్లు అకారణంగా చెమర్చాయి.

'మరి నాన్నో' మళ్లీ ప్రశ్నించేశా.

'నాన్న అంటే నాన్న గారే. ఆఫీసులో ఉన్నారుగా' అని చెప్పింది.

అందుచేతనే వాణ్ణి 'సెన్సిటివ్' అన్నాను. తప్పు కాదని నీకే తెలుస్తుంది.

ఆటలలోనూ చదువులోనూ ఎప్పుడూ ప్రథముడుగా వచ్చేవాడు. గెంతుకుంటూ బహుమతులను తీసుకువచ్చి చూపిస్తుంటే ఏ తండ్రికి ఆనందంగా ఉండదు? కాని చిగురుకునే రోజుల్లో నువ్వు నన్నునే వాడి విగా 'రాజూ నువ్వు బహు మందుడివోయ్' అని. అప్పుడు నీ మాటలను అక్షరాలా నిజమనిపించేవాణ్ణి. నా భార్య సంతోషానికి మాత్రం అవధులుండేవి కావు.

వాడు నా కెంతో గౌరవం తీసుకువచ్చేడు. బజార్లో నా వెంట వాడు నడవడం నాకే గర్వ కారణంగా ఉండేది. వాడు ఆర్జించిన కీర్తి నువ్వు కూడా ఆర్జించి ఉండవంటే ఆశ్చర్యం లేదు.

'మీ అబ్బాయా బాబూ! ముగుకైన వాడు వృద్ధిలోకి వస్తాడు' అని ఉపాధ్యాయులు సాదరంగా వాడివైపు చూచేవారు. వాడు వినయంగా నమస్కరించేవాడు. అప్పుడప్పుడు వాడిబడిలో బహుమతు లివ్వడానికి నన్ను ఆహ్వానించేవారు. మోహన్ నావద్ద బహుమతులు పుచ్చుకుంటూండగా ఉపాధ్యాయులు కూడా చప్పట్లు కొట్టేవారు.

వక్తృత్వపు పోటీలలో కూడా ఎప్పుడూ ప్రథముడే. పాఠశాల వార్షికోత్సవంరోజున వాడు మాట్లాడుతూంటే నువ్వు జ్ఞప్తికొచ్చేవు. వేదికమీదకు వచ్చేసరికి ఉత్సాహంతో ఊగిపోయేవాడు. శ్రోతలను ఊపివేసేవాడు.

'నాన్నగారూ! మా స్కూలు పార్లమెంటుకి నేను ప్రధానమంత్రి నయ్యేనండీ' అని వాడు చెప్పిన రోజున నువ్వు జ్ఞాపకానికొచ్చేవు! కాలేజిలో చదివేరోజుల్లో అంటూండేవాడివిగా 'ఏనాడో ఒకనాడు మంత్రినయితీరతానురాజూ' అని. అంత సమర్థుడివి ఈ నాటివరకూ మంత్రిపదవిపొందకుండా ఉండడం చాలా ఆశ్చర్యకరమైన విషయమే...

వాడికి 'మెరిట్ స్కాలర్‌షిప్' వచ్చినట్టు హెడ్‌మాష్టరు స్వయంగాచెప్పి ఆనందం వెలిబుచ్చేరు. నాటి సాయంత్రం ఆటల నుండి వస్తూనే అడిగేడు.

'నాన్నగారూ మనం డబ్బుగలవాళ్ళం కదండీ' అని. 'అవునుబాబూ' అన్నాను నేను.

'మరి స్కాలర్‌షిప్ డబ్బున్నవాళ్ళకెందుకండీ' నేటిమంత్రుల నడుగవలసిన ప్రశ్న కదూ.

'అందరిలోనూ ఫస్టు వచ్చినందుకు అది బహుమతిబాబూ' అని దాని అర్థం చెప్పేను.

'ఐతే దానిని నేను తీసుకుని నాతో చదివే ఒక బీదఅబ్బాయికిచ్చేస్తానండి నాన్నగారూ'. వాడి దాతృత్వాన్ని మనసులో అభినందించకుండా ఉండలేకపోయేను.

అటువంటివాడు ప్రస్తుతం ఒకదొంగ, జేబ్రదిమ్మరి, అబద్ధాలకోరు. విచిత్రంగా ఉంది కదూ నీకు!"

రఘునాథ్ తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. ఒక్కమారు ఈ ప్రపంచంలోకి వచ్చి పడ్డాడు. తాను ఇంతవరకూ చదివినది ఈ ఉత్తరం అని తెలుసుకున్నాడు. రాత్రి పన్నెండు గంటలు వినబడ్డాయి.

"అబ్బ! ఇంతవరకూ ఏం చదువుతారండీ, ఇంక పడుకోండి" అంటూ శ్రీమతి వచ్చి నిద్ర సంగతి జ్ఞప్తికి తెచ్చింది.

మర్నాటికి సివిల్ కేసు వాయిదా ఒకటీ క్రిమినల్ కేసూ రెండూ వున్నాయి. డైరీని తిరగవేసి చూసుకున్నాడు. 'అన్నీ సిద్ధముగానే వున్నాయి. రేపు వుదయం చూసుకుంటే చాలు' అనుకున్నాడు. ఈ ఉత్తరాన్ని డ్రాయరు సొరుగులో పెట్టి తాళంవేసి పడకగదిని ప్రవేశించాడు రఘునాథ్.

మరునాడు వుదయం లేచి కేసులకు కావలసిన విషయాలు చూసుకున్నాడు. అవతల గుమాస్తా సాక్షులను ఆయత్తపరుస్తున్నాడు. స్నానాదికాలు పూర్తిచేశాడు. శ్రీమతివచ్చి తలకు నూనెరాసి దువ్వింది. భోజనం చేసి కారులో కూర్చునేటప్పటికి పది కొట్టింది.

కోర్టు పని పూర్తి అయ్యేసరికి అయిదు దాటింది. తిన్నగా కె. జి. హాస్పిటల్ కు నడిపేడు కారును. మోహన్ బెడ్ వద్దకు వెళ్లేటప్పటికి నర్సు వచ్చింది. "కొద్దిగా టెంపరేచర్ వచ్చిందండీ. ఇంజక్షన్ యిచ్చేరు డాక్టర్" అని చెప్పింది. బయటకు వస్తుంటే నర్సు నెమ్మదిగా పిల్చింది, "లాయర్ గారూ ఒక్కమారిలా రండి." డిస్పెన్సింగ్ రూమ్‌కి నర్సును అనుసరించేడు రఘునాథ్. డ్రాయరు సొరుగులోనుంచి తీసిన బంగారు గొలుసును ఇస్తూ "అబ్బాయి జేబులో దొరికిందండి" అని చెప్పింది. పది రూపాయలు పారితోషికం ఇచ్చి జేబులో వేసుకున్నాడు గొలుసును...అటువంటివాడు ప్రస్తుతంఒక దొంగ, జేబ్రదిమ్మరి, అబద్ధాలకోరు..., రాజారావు వ్రాసిన విషయం జ్ఞప్తికి వచ్చింది. మనసు వికలమై పోయింది. గబగబా అడుగులు వేసి కారును సమీపించేడు. కారు సెంచురీక్లబ్ కు దారి తీసింది.

యాంత్రికంగా ఆటలాడి అన్నిటిలోనూ ఓడిపోయాడు. ఉల్లాసంగా గడపవలసిన కాలాన్ని అతి భారంగా గడిపి ఎనిమిదిన్నరకి ఇంటికి చేరాడు. వేడినీటి స్నానం తదుపరి భోజనం పూర్తి చేసి మేడమీదికి వెళ్లేటప్పటికి పదిగంటలు దాటింది. జిడజిడ వాన




ఈ సేనాధిపతి
మూలవ్యాధితో
బాధపడి
అసంతృప్తి
చెందియుండెను.
హెడంజా
ఆయనకు
పూర్తినివారణ నొసగెను




ఈ గుర్తుగలదే అసలైనది

హెడంజా మూలశంకకు, నెత్తురు పడుటకు, చర్మపు పగుళ్లకు వెంటనే చిరమైన నివారణ కలిగించును; నొప్పి దురదలను పోగొట్టి మలమును సుఖముగా జారునట్లు చేయును.

హెడంజాలో తిమ్మిరెక్కునట్లు చేయగల మందులేవీ లేవు. మరియు వస్త్రములను ఖరాబుచేయదు.

IZ-645 TG

-చినుకు ప్రారంభమైంది. ఉత్తరం తీసి పర్సులో వ్రాలేదు.

'వాడు అలా ఒక్కమారు మారడం నాకే ఆశ్చర్యాన్ని కలిగించింది. కారణా లెన్నో ఉన్నాయి. కాని అసలు కారణం నేను ముందు వ్రాసినట్టు వాడిది అతిసున్నితమైన మనస్తత్వం కావడం.

ఇంటర్మీడియేటులో స్నేహితుల మయినా నాడే మన ఇద్దరి దృక్పథాలు వేరని గ్రహించాం. అయినా మన స్నేహం కొనసాగడానికి కారణం నాలో వుండే "సర్దుకుపోయే" శక్తి అంటే ఈనాడు నువ్వు నమ్ముతావు.

అప్పుడు నువ్వు ఆశావాదివి. ప్రపంచమంతా నిన్ను ఆహ్వానిస్తున్నట్లు ఉత్సాహంగా పనిచేసుకు పోయేవాడివి. మరి నేను నీ దృష్టిలో అప్పుడొక 'గాంగళీ'ని. బ్రతుకంటే బాధ్యతాయుతమైనదన్న భావాలు ఆనాడే నాలో నాటుకున్నాయి. అటువంటి ఊహాలు నీకపుడు ఛాందసంగా కన్పించేవి. మన స్నేహితుల వద్ద నన్ను విమర్శించినా పట్టించుకునేవాణ్ణి కాదు.

స్వాతంత్ర్యం అంటే నాడు నువ్వెంత ఉవ్విళ్ళూరేవాడివో నేనంత నిర్లిప్తంగా ఉండేవాణ్ణి. నాటినా నిర్లిప్తస్థితికీ, నేటి మనదేశపరిస్థితికీ ఎంతోదూరం నాకు కనబడటంలేదంటే తప్పులేదేమో. కాలపరిస్థితులు నీవంటి ఆశావాదులకు అవకాశాలు కల్పించేయి. వానిని వినియోగించుకొని కొందరు పురోగమించేరు.

అప్పుడు స్టేజిమీద నువ్వు స్వాతంత్ర్యం గురించి భాషిస్తూంటే అందరూ ఆనందోద్రేకాలతో వినేవారు. సత్యాగ్రహాన్ని ప్రోత్సహిస్తూ నువ్వు మాట్లాడుతూంటే అందరూ జేజేలు కొట్టేవాగు. నీలోని ఉత్సాహాన్ని చూచి నేను సంతోషపడినది తాత్కాలికంగామాత్రమే. అప్పుడే నువ్వన్నావు 'రాజా! నువ్వుబహుమందుడివోయ్' అని. నాకు నిన్ను చూచిన ప్రతివాడూ నీకుఉజ్వలమైనభవిష్యత్తు ఉందని చెప్పేవాడు. నువ్వు ఎన్నికలలో పోటీచేసినపుడు ప్రచారం చేసే వాణ్ణి కానుగాని నాఓటుమాత్రం నీకు వేసి వచ్చేవాణ్ణి.

చదువులో నన్ను అధిగమించలేకపోయినందుకు నువ్వు కొద్దిగా కించపడుతూండే వాడివి. కాని నేనప్పుడు 'బట్టీదాసు'ని. 'రాజులాగ చదివితే ఈపాటికి గోల్డు మెడలు కొట్టిపారేదును' అని సగర్వంగా నువ్వు ప్రకటించినరోజులు లేకపోలేదు. అవి మాటలు గానే ఉండిపోయేయి...

బి. ఏ. లో ప్రవేశించి స్నేహితులుగా మిగిలినది మనసమూహంలో మనం ఇద్దరం మాత్రమే. రామారావుపేటలో మనలాడ్జి, మనలాడ్జి కెదురుగా కరివేపాకు చెట్టు గల

# నిప్పుకోడి

ఇల్లు. అన్నీ ఇప్పటికికూడా నాకళ్లకు కట్టినట్టున్నాయి. ఆ కరివేపాకుచెట్టు గల ఇంటి కిటికీ నీకు జ్ఞాపకముండే ఉంటుంది.

ఆ ఇంట్లో ఇద్దరేఇద్దరు వ్యక్తులుంటూండే వాళ్ళు. నువ్వీసంగతి మర్చిపోలేవు. వాళ్లు మేనత్తా మేనకోడళ్లని ఆలాడ్జిలోని మనకందరకూ తెలిసినదే. ఇద్దరూ వితంతువులే కదూ. మేనకోడలు నాటిగొ'జుల్లో ధైర్యం చేసి కాలేజిలో ప్రవేశించింది. మనం బియ్యే ఫైనలులో ఉన్నపుడామె ఇంటరు మొదటి ఏడు చదివిందికదూ.

కాలేజిలో నీ ఉపన్యాసాల నామె చాలా ఉత్సాహంగావినేది. ఉపన్యసిస్తూ మధ్య మధ్య నువ్వుకూడా ఆమెను చూస్తూండే వాడివి. ఇదంతా నేను గమనిస్తూండేవాణ్ని. ఇంటికివచ్చినతరువాత ఆకిటికీవద్ద ఎల్లప్పుడూ ఆమెముఖం తారట్లాడుతూండేది. నువ్వు తలగువ్వకునే నెపంతో, కాగితాలు పారవేసే నెపంతో వీలైనన్ని సార్లు మనకిటికీవద్దకు వెళ్ళి ఆమెను చూస్తూండేవాడివి. అంత మందుడిని ఇన్ని విషయాలెలా గమనించానో అని నీకు ఆశ్చర్యంగావుందికదూ. ఇంకా ఆశ్చర్యపోతావు ముంగు ముందు!

ఇంతలో శ్రీమతివచ్చి రఘునాథ్ కు ఓవల్టీన్ అందించింది. త్రాగేసి కప్పు తిరిగి ఇచ్చేసాడు, రాత్రి పదకొండు గంటల సమయం. రఘునాథ్ గంభీరంగా ఉన్నపుడు మాట్లాడించడమంటే ఆమెకుభయం.

"1947 ఆగస్టు పదిహేనవతారీకున మన దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వదలచినట్లు అట్లీ ప్రభుత్వం ప్రకటించినరోజులవి. నీతపస్సు ఫలించినట్లు ఆనందంపొందేవు. 'స్టూడెంట్ గా వుండి స్వాతంత్ర్యం సంపాదించేం. ముందు ముందు మంత్రినయి దేశాన్ని వన్నెకెక్కిస్తాను' అని మా సంనూద చెయ్యివేసి చెప్పావు.

సరిగా ఆనాడే అర్ధరాత్రి నాకు తెలివి వచ్చింది. నువ్వు నీ మంచంమీదలేవు. అవ

> ఉపాధ్యాయుని భార్య:- ఏమండీ! కుంపటి అంటించుకోడానికి చిత్తుకాగితాలు అయిపోయాయండీ!
>
> భర్త:- అయితే ఉండు, ఇవాళే పిల్లలకు పరీక్షపెడ్తా.
>
> జి. ఎల్. ఎన్. శాస్త్రి (బందరు)

తలకుపాళ్ళ ఉంటూవనుకున్నాను. పదినిముషాలు, అరగంట దాటినా నువ్వు తిరిగి రాకపోవడం నాకు విచిత్రంగా కనబడింది. ఏమీ అర్థంకాక కిటికీవద్ద నిల్చున్నాను. ఎదురుగా వున్న ఇంటి తలుపు చప్పుడైంది. ఆ మసక చీకటిలో నువ్వు బయటకు రావడం, ఆమె తలుపు వేసుకోడం చూసేను. నిర్ఘాంతపోను. ఇంకా క్లిష్టమైన విషయాల నర్థంచేసుకో వలసి ఉంది.

ఎన్నాళ్ళనుండి 'అది' జరుగుతున్నదీ ఊహించలేకపోయాను. కాని ఆదర్శవాదివి. నీ మనసులోని ఉద్దేశ్యమేమిటో. తొందరపడి నీతో తగువు తెచ్చుకోకూడదని నిశ్చయించుకున్నాను. స్వతహాగా మాట్లాడడంలో ప్రజ్ఞలేనివాడిని. అందులో నీతో వాదించడమంటే నాకు మరీ భయం. మర్నాడు రాత్రి అప్రయత్నంగా తెలివి వచ్చింది. నువ్వు మెల్లిగా గది తలుపుతీసి బయటకు వెళ్ళేవు. అప్పుడు ఒంటిగంట కొట్టింది. నువ్వు తిరిగి వచ్చినప్పటికి రెండున్నరయింది. అంతసేపూ నా మనసు రకరకాల ఆలోచనలతో నిండిపోయింది. నిన్ను బయాట పెట్టి రభస చెయ్యడం నా కిష్టంలేదు. పైగా భయంకూడా. కాలేజిలో పలుకుబడి ఉన్నవాడివి, ఆ విషయం నామీదకే త్రోసివేయగల సమర్థుడివికూడా' అని మౌనం వహించేను. మరి రెండురోజులా విషయాన్ని గమనించిన తరువాత ఉండబట్టలేకపోయేను. నేనే ఆగదిని వదిలివేద్దామనుకున్నాను!

ఇంతలో నువ్వే ఆ గదిని ఖాళీచేసేవు. ఏకంగా గాంధీనగరానికి బసమార్చివేసేవు. జరిగిన పనికి పశ్చాత్తాపపడిఉంటావనుకున్నాను. కాని పశ్చాత్తాపపడవలసిన సమయం దాటిపోయిందని నువ్వు గ్రహించినదీ లేనిదీ నాకింతవరకూ తెలియదు. చదువు ఆ గదిలో సమంగా జరగటంలేదని సూక్ష్మంగా తప్పించుకున్నావు. కొన్నాళ్లు ఆ కిటికీవద్ద కన్నీళ్ళతో నిండిన ఆమె ముఖం కన్పించింది. కాలేజిలో నువ్వు యథాప్రకారం కలిసేవాడివి, మాట్లాడేవాడివి. ఆ విషయం నాకు తెలిసినట్లు నీకు తెలియక పోవటంచేత నీ ఉత్సాహానికి భంగం కలుగలేదు.

బి. ఏ. పూర్తిఅయ్యాక నువ్వు 'లా' చదవడానికి విశాఖపట్నం వెళ్ళినట్లు నాకు తెలిసింది. నేను 'సి. ఏ.' చదవడానికి గుంటూరు వెళ్ళేను. దగ్గరగా ఉన్నంతకాలం స్నేహంగా మెసిలినా దూరంగా వెళ్ళినపుడు ఉత్తరాలు వ్రాసే అలవాటు మన ఇద్దరికీ లేదు. అందుచేత అంతగా బాధపడవలసిన అగత్యంకూడా లేకపోయింది. ఎప్పుడూ గతాన్ని మరచిపోయే స్వభావం నీది. కాని నేను అంత సులభంగా మరువగలిగేవాడినికాను. అప్పుడప్పుడు ఎకౌంట్స్ చూస్తూ మధ్యలో ఆలోచ

మెట్టూరు


మల్లులు

METTUR MULL

లాంగ్‌క్లాత్

మెట్టూరు మల్లులు
శ్రేష్ఠమైన మల్లులు
తయారించువారు
మెట్టూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
మెట్టూరు డామ్ ఆర్ యస్. సేలం జిల్లా
మ్యానేజింగ్ ఏజెంట్లు
డబ్ల్యు. ఎ బియర్డ్‌సెల్ & కంపెని
(ప్రైవేటు) లిమిటెడ్, మద్రాసు-1

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్
మద్రాసు-17



* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అనేక బాధలు వచ్చే స్త్రీలకు బాధలన్నీ తొలగించును సాదా : రు. 8 స్పెషల్ : రు. 5 అదనపు స్పెషల్ : 8/-
ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయండి.
P. Devee & Co (M-1) Calcutta-40.

# నిప్పుకోడి

నల్లో పడిపోయేవాణ్ణి. 'ఆమె ఇప్పుడు ఎక్కడ ఉన్నదో, ఏంచేస్తున్నదో' ఇత్యాదులు నామనసులో దొరలవి. నువ్వు హాయిగా యూనివర్సిటీ హాస్టల్లోనో, ఏ లాడ్జిలోనో కులాసాగా గడుపుతూ కొండలమీద ఎక్కుతూ అగాధాలలోకి దిగుతూ (విశాఖ నిండా అవేకదూ) సముద్రపు ఒడ్డున విహరిస్తూ ఆహ్లాదంగా గడిపిఉంటావు ఆరోజుల్ని.

అప్పటికే నాకు సంబంధాలు రావడం ప్రారంభమైంది. నువ్వు నన్ను అనకే అన్నావుగా నేను ఛాందసుణ్ణి అని. ఆ ఛాందసత్వాన్ని వివాహ విషయంలో కొద్దిగా చూపించేను. 'పెళ్ళి' అనేది పెద్దల బాధ్యత మీద జరగవలసిన కార్యం అన్నభావం నాలో ఎప్పటినుండి ఉండేదో కాని అప్పటికి క్రియతః బయటపడింది. 'పిల్లను నేను చూస్తాను. మిగతా విషయాలలో మీరు సర్వ స్వతంత్రులు' అని నాన్నగారికి వ్రాసేను. నేను నీలాగ స్వతంత్రించిఉంటే ఈ కథే లేకపోయేది. ఏదో సంబంధం నిర్ణయించేరు నా తలిదండ్రులు, సాంప్రదాయానికీ స్తోమతకీ సరితూగగలవాళ్ళని వ్రాసేరు.

మూడురోజులు సెలవు తీసుకుని బయలుదేరి వెళ్ళేను. ఇది జరిగినది పందొమ్మిదివందల నలభైయేడు ఆగస్టు మొదటివారంలో. అంటే మరో పదిరోజులకు మనం బానిసత్వంనుండి విముక్తి పొందబోయే సమయంలో.

పెళ్ళిచూపులకు 'వాళ్ళ' ఊరు వెళ్ళేం. ఊరిపేరు యానాం. నీకు 'యానాం' అంటే బాగా తెలుసుకదూ. ఇంటర్మీడియేట్ చదివే రోజుల్లోనే చాలాసార్లు వెళ్ళివచ్చావు. 'యానాం' తో నీకూ ఆనాడే యాదృచ్ఛిక సంబంధం ఏర్పడిందని ఎవరేనా అంటే నేను అభ్యంతరం చెప్పలేను.

లాంఛనంగా బస్సుస్టాండుకు గుర్రపు బండిని తీసుకువచ్చేరు కాబోయే నా అత్తవారు. మిట్టపల్లాలుగా ఉన్న రోడ్డుమీద నెమ్మదిగా ప్రయాణంచేసి వారి గుమ్మం ముందు దిగేం.

దిగుతూంటే వారి ఎదురింటి కిటికీలో 'ఆమె' ముఖం కనబడింది. పేరు 'జానకి' కదూ! మూర్తీభవించిన శోకదేవత అలాగే ఉంటుందనుకుంటాను. ఇంకొక సమయమైతే ఆమెను కలుసుకొని ఉండేవాడినేమో. అది పెళ్ళిచూపుల సమయం. అదీకాక నేను మందుడిని, అటువంటి విషయాలను పటించుకునే తత్వం నాదికాదు. ఈ విషయం నీకు తెలుసుగా!

పెళ్ళిచూపులు అవిన తరువాత ఆ సంబంధానికి అభ్యంతరం చెప్పవలసిన కారణాలు నాకు కన్పించలేదు. అందం అనే మాటకు నేను విలువ ఇవ్వనని నీకు తెలుసు. వినా అనాకారిమాత్రంకాదు నా భార్య. ఆ నిర్ణయం చేసుకున్నందుకు నన్ను నేను ఎన్నోమార్లు అభినందించుకున్నాను. నువ్వూ మరి యే దేశభక్తుడూ చెయ్యలేని త్యాగం ఆమె చేసింది. ఆమె భర్తగా నేను గర్వించేను తరువాత.

పెళ్ళికి అంగీకరించి గుంటూరు వెళ్ళిపోయేను. ఎక్కడ చూచినా స్వాతంత్ర్యదినానికి అట్టహాసమైన తయారీలు జరుగుతున్నాయి. దేశమంతా ఆనందించేకాలంలో నేను చెప్పతగ్గ ఆనందాన్ని అనుభవించలేకపోయేను. నాది కూడా కొద్దిగా సున్నిత మనస్తత్వం అవడమే అందుకు కారణం. నాకు సంబంధించిన 'జానకి'ని తల్చుకుంటూ గడిపేను ఆ సమయాన్ని. ఆ ఆలోచనలన్నీ ముందు జరగబోయే సంఘటనలకు నాంది అని నాకు ఆనాడు తెలియదు.

అప్పటికే నువ్వు మీ 'మిస్ లా కాలేజి' తో ప్రేమ కలాపాలు సాగిస్తున్నట్లు అక్కడ 'లా' చదువుతున్న నా గుంటూరు స్నేహితులు కొందరు నాకు తెలియచేసేరు. నాటికి నీలో హర్షించతగ్గ గుణం ఒక్కటీ లేదని నిశ్చయించుకున్నాను. నువ్వు దీనిని చదివి బాధపడాలనే నా ఉద్దేశం.

డిశంబరులో జరిగిన నా పెళ్ళికి నీకు ఆహ్వానం పంపేను. కాని నువ్వు రాలేదు. కారణం నీ అంతరాత్మకు తెలుసు. శుభకాంక్షలు తెలుపుతూ టెలిగ్రాం ఇచ్చేవు. జవాబు వ్రాసేను. పెళ్ళికి విడిదిగా 'జానకి' వాళ్ళ ఇల్లు ఇచ్చేరు. ఆ నాలుగురోజులూ ఒక గదిలో జానకి ఆమె తల్లీ కాలక్షేపం చేసేరు.

పెళ్ళిసందడి తగ్గింది. చుట్టాలు వెళ్ళిపోయేరు. మర్నాడు మా ప్రయాణం. రాత్రి పన్నెండు దాటింది. చలి ఎక్కువగానే ఉంది. తెలివివచ్చింది. అఘోర నిశ్శబ్దతలో వెక్కి వెక్కి ఏడుస్తూన్న శబ్దం వినవచ్చింది. ఆ కంఠం ఎవరిదో కారణం ఏమిటో నాకు ముందే తెలుసు. ఇప్పుడు నీకూ తెలుసు.

నా జీవితంలో ధైర్యంగా ప్రవర్తించిన క్షణాలు ఏమైనా ఉంటే అవి నాటిరాత్రే అని చెప్పుకోవాలి. నెమ్మదిగా లేచి ఆ ఏడుపు వినవస్తూన్న గదివేపు వెళ్ళేను.

'నేను ఇంక బ్రతకలేనమ్మా. చచ్చిపోతాను. నేను పుట్టలేదని అనుకో' జానకి చెబుతోంది.

'జరిగిపోయినదానికి విచారించి ఏంలాభం తల్లీ. వచ్చిన అపఖ్యాతి ఎలాగూ వచ్చింది. ఇప్పుడు నాకన్నుకూడా కాల్చిపోతానంటే

ఎలా చెప్పు' అనునయిస్తూ బాధకరంగా అంటున్నది ఆమె తల్లి.

నెమ్మదిగా తలుపు నెట్టేను. ఇద్దరు శోకమూర్తులు కూర్చుని ఉన్నారు. చిన్న దీపపు వెలుగు వాళ్ళ కన్నీళ్ళలో ప్రతిబింబిస్తోంది. నన్ను చూచి ఆమె తల్లి నిర్ఘాంతపోయింది. జానకి 'మీరా' అని మాత్రం అనగల్గింది. అంతకుముందే జానకి నా విషయం చెప్పి ఉంటుంది.

'చూడు బాబూ ఈ విధంగా నట్టేట్లో ముంచేసిపోతే ఏంచెయ్యగలం చెప్పు. ఆసరాలేనిదికదా అని చదువుకి పంపుతే ఈ పిడుగు పడింది. ఇప్పుడేం చెయ్యమంటావు' ఏడుస్తూనే అడిగిందితల్లి.

'మొట్టమొదటే ఒంటిమీద తెలివివుండి ప్రవర్తించవలసింది' అన్నమాటలు నోటి చివరకు వచ్చేయి. కాని అంత పరుషంగా మాట్లాడే ప్రకృతి నాదికాదని నీకు తెలుసు. నిగ్రహించుకున్నాను. క్రిందపడినవాడి మీద రాయివిసరడం తేలికే. సానుభూతి అన్నది ఆనాడు కలిగింది నాలో. చెప్పవలసిన నాలుగు అనునయింపు మాటలూ చెప్పేను. నీ అడ్రసు అడిగితే ఇచ్చేను. నీకు ఉత్తరాలు వ్రాసినట్టు కూడా తరువాత చెప్పింది.

మరికొంచెం మనోధైర్యం కలవాడినైతే ఆమెకూ నీకూ బలవంతంగానైనా పెళ్ళి జరిపించి ఉందును. 'లా' చదువుకున్నవాడివి నీకా విషయం తెలుసు. నేను మందుడిని. పైగా విధి అనే బలవత్తరశక్తి ఇంకో విధంగా లాగింది సంఘటనల్ని.

పెళ్లి అయినవెంటనే గుంటూరులో కాపురం పెట్టేను. స్కూలు పైనలు చదివిందిలే నాభార్య. ఐనా నా ఆశయాల కనుగుణంగా ఆమె కొద్దిగా ఛాందసురాలే. ఒకనాడు జానకివిషయం ప్రస్తావించేను. జానకిపట్ల ఎంతో సానుభూతిని చూపించింది. ఆ సానుభూతి ప్రత్యేకంగా ఆడవాళ్ళలోనే తక్కువ అన్న విషయం అందరికీ తెలిసినదే. ఆమె భావాలు నాకు ఆమెపట్ల ఉన్న ప్రేమను గౌరవంగా మార్చాయి.

'ఒక్క విషయం అడుగుతాను మీరేమీ అనుకోకపోతే' సంశయిస్తూ అడిగింది వచ్చిన పదోరోజునే.

'ఏమిటో అది' అన్నాను.

'పాపం జానకికి నెలలు నిండుతున్నాయి. కాకినాడ నిండా వాళ్ళ బంధువులే అట.'

'ఐతే'

మరి మాట్లాడలేక ఒక కాగితాన్ని నాకు అందించింది. అది జానకి వ్రాసిన ఉత్తరం. 'స్నేహితురాలిగా నిన్ను ఒక్కగా నొక్క కోరిక కోరుతున్నాను. కాకినాడ ఒకకందిరీగల పుట్ట. అక్కడ నేను బ్రతకలేను. నెలలు నిండుతున్నాయి. గుంటూరులో నా పురిటికి ఏర్పాటు చెయ్యమని నిన్ను ప్రార్థిస్తున్నాను. మీవారి అంగీకారం తీసుకునే ఆపని చెయ్యి. ఆయనకూడా కాదనరు. నా ఆవేదనను అర్థం చేసుకునేవాళ్ళు మీరిద్దరుమాత్రమే. ఆశతో జవాబుకోసం ఎదురుచూస్తున్నాను'

నాభార్యకోరికను తిరస్కరించలేకపోయేను. ఒకమంచిపని స్వయంగా ధైర్యంగా చెయ్యగలశక్తి నాలో లేకపోయినందుకు ఆ మంచి పనికి కారకుడిగానైనా ఉండడానికి ఆమె నాకు అవకాశం కల్పించింది,

జానకి పురిటికి గుంటూరు వచ్చింది. మా ఇంట్లోనే బస. బంధువులకు దూరంగా ఉండడంచేత ఆమెకుగాని మాకుగాని ఎటువంటి అవాంతరాలూ వచ్చిపడలేదు. నన్ను 'అన్నయ్యా' అని పిలిచేది. ఎప్పుడూ పుస్తకంచదవడమో లేక కుట్టుకుట్టడమో మొదలైన పనులలో నిమగ్నమై ఉండేది. అతి తక్కువగా మాట్లాడేది.

'ఇంత నిర్లిప్తంగా ఉండేదానివి ఎలా మోసపోయేవమ్మా' అని ఒకరోజున ఉండబట్టలేక అడిగేశాను.

'అదొక పీడకల అన్నయ్యా. నాకే తెలియకుండా జరిగిపోయిందది. ఎప్పుడూ కాలేజిలో ఆదర్శయుక్తమైన ఉపన్యాసాలు ఇస్తూండేవారుగా. ఆటలలోను సభలలోను అగ్రతాంబూలం ఆయనదేగా. ఉన్నతభావాలుగల వ్యక్తి అనుకున్నాను. మొట్టమొదటనాతో మాటాడినపుడు జవాబు చెప్పకపోవడం అసభ్యత అని మాట్లాడేను. నెమ్మదిగా పరిచయం చనువుగా మారినతర్వాత నన్ను పెళ్ళిచేసుకుంటానన్నారు. ఆయన భావాలను ఆయననూ ఆరాధించేను. అదృష్టవంతురాలి ననుకున్నాను. అప్పుడు నేను చేస్తున్న పని ఆదర్శమైనదని గర్వపడ్డాను. కాలు జారింది. పతనమై అగాధంలో పడిపోయేను. దేవదానవప్రయత్నంలో ప్రప్రథమంగా పుట్టిన హాలాహలాన్నే అమృతంగా భావించేను' అదొకరకమైన ఉన్మాదంలో చెప్పింది. అప్పుడుకూడా నిన్ను గౌరవించింది ఆమె.

పందొమ్మిదివందల నలభైఎనిమిది జనవరి ముప్ఫయ్యవ తేదీసాయంత్రం దేశమంతా ఒక్కమారు విషాదంలో మునిగిపోయింది కదూ. జాతిపిత మహాత్ముని పొట్టబెట్టుకున్నాడొక క్రూరాత్ముడు. ఆనాడు మన దేశంలో విచారించని ప్రాణి ఉండి ఉండదు. నువ్వుకూడా హృదయాన్ని కరగించే ఉపన్యాసం ఇచ్చి ఉంటావు మహాత్ముని హతా స్మరణంగురించి వాడు ఆ విషాద సంఘటనను తోపాటు నేను మరొక విషాద ఘటనను కళ్ళారా చూచేను. దానినిగురించి అనుకున్నవాళ్ళం ఈ ప్రపంచంలో నేనూ నాభార్య మాత్రమే.

అసలు విషయం : నాటిసాయంత్రమే జానకి మగశిశువును ప్రసవించి మరణించింది. అమృతమనుకుని ఆమె గ్రహించిన హాలాహలం ఆమెనే మ్రింగివేసింది. చేసిన ఉపకారానికి మాకు దక్కిన ప్రతిఫలం దిక్కులేని ఆపసికందు.

ఇంతకుముందే వ్రాశానుకదూ నీవంటి ఏ దేశభక్తుడూ చెయ్యలేని త్యాగం నాభార్య చేసిందని ఊహించుకో.

బ్యాంకులో చేరినతరువాత కాకినాడఏజెంటుగా ట్రాన్స్ఫర్ ఐంది. తనపుట్టుకకు హేతువైనప్రదేశంతో వాడికేవిధంగా అనుబంధం తెగవలసివస్తుందని నేనెప్పుడూ అనుకోలేదు. వాడు నీకొడుకు కాదు అన్నభావం నా హృదయాంతరాళంలో స్థిరపడిపోయింది నాకు. అంత ఉదాత్తతను మనస్ఫూర్తిగా ఏనాడూ ప్రకటించలేకపోయేను.

.........................

'నాన్నా నాఅమ్మ ఎవరు, నాన్న ఎవరు, ఎక్కడున్నారు?' ఒకరోజు సాయంత్రం వచ్చి నన్ను గంభీరంగా నిలవేసి అడిగాడు. ఏది కాకూడదనుకున్నానో అది జరిగిపోయింది. నీకూ నాకే కాక ఈవిషయం పరాయివాళ్ళకు కూడా తెలుసునని ఆనాటివరకూ నాకు తెలియదు.

నేనేమని సమాధానం చెప్పగలను? నావద్ద పెరిగినందుకు నా హృదయాన్నీ, నీకు పుట్టినందుకు నీ గుణాల్నీ పుణికి పుచ్చుకున్నాడు వాడు.

నాటినుండి వాడు తిన్నగా ఒక్కరోజు భోజనం చెయ్యలేదు. బడికి వెళ్ళలేదు. ఇంటి పట్టున ఉండలేదు. నాకే మొహం చూపించడానికి భయపడేవాడు. బలవత్తరమైన విధి వాడిని దేశద్రిమ్మరిగా, దొంగగా రూపొందించింది. వాడు నాకు కీర్తి తెచ్చినపుడెంత నిర్లిప్తత వహించేనో వాడు నాకు అపఖ్యాతి తెచ్చినప్పుడు కూడా అంత నిర్లిప్తతతోనే గ్రహించేను.

నిప్పుకోడి ఇసుకలో తలదూర్చి తన్నెవరూ చూడటం లేదని అనుకుంటుందట. గతాన్ని మరచి హాయిగా జీవితాన్ని గడుపుతున్న నీ జీవితంలో ఆ 'ప్రమాదం' జరగడం ఈ సత్యం నిరూపించబడడంకోసమే.

ఇట్లు,
రాజు.

టెలిఫోన్ గణగణమ్రోగింది.

'హలో! రఘునాథ్ గారూ అబ్బాయికి 'సంధి' కమ్మిందండీ. వెంటనే రావాలి 'సీరియస్' నర్స్ చెప్పింది.

త్వరత్వరగా బట్టవేసుకుని కారుని కే.జి. హాస్పిటల్ కు పోనిచ్చేడు రఘునాథ్. వార్డులో అడుగుపెడుతూంటే మోహన్ తల మీదనుండి తెల్లటిముసుగు కప్పింది నర్స్. ★

రోగి:-ఒక్క పన్ను పీకడానికి అయిదు రూపాయల ఫీజా? రెండు సెకనులపనిగదా!

దంతవైద్యుడు:-ఫీజుమాత్రం తగ్గదుకాని నెమ్మదిగా అరగంటసేపు పీకుతాన్లే.

ఎ. వి. సుబ్బారావు (కడప)